

2లో

వెనుకబడిన జిల్లా ప్రకటన పట్ల కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన బీజేపీ నాయకులు.

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

ఆగష్టు : 07 బుధవారం సంపుటి : 28 సంచిక : 188

# తనపై ఆరోపణలు నిరూపించగలరా?

## - తప్పు చేసినట్లయితే ఏ శిక్షకైనా సిద్ధం
## - బోడపాడు సర్పంచ్ రమణారెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: తాను సర్పంచి పదవి అడ్డం పెట్టుకొని ఎటువంటి భూ అక్రమాలకు పాల్పడిన, తన పై చట్టపరంగా చర్యలు తీసుకోవచ్చని బోడపాడు సర్పంచిఎం. రమణారెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ సోమ వారం మా గ్రామానికి సంబంధించిన మా బంధువులు కొందరు వారి భూములు ఆక్రమించుకున్నానంటూ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మా మామ, ఆయన కూతురి కోసం ఇచ్చిన భూమిని తాను ఎలా ఆక్రమించుకున్నట్లు చెప్తారని ప్రశ్నించారు. గ్రామంలో లేదా మండలంలో ఎప్పుడైనా, ఎక్కడైనా తాను తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎవరి భూములను ఆక్రమించి ఉన్నట్లయితే నిరూపించుకోవాలని ఈ సందర్భంగా సవాల్ విసిరారు. అలా నిరూపించ గలిగితే తాను ఏ శిక్షకైనా సిద్ధంగా ఉన్నా నంటూ రమణారెడ్డి స్పష్టం చేశారు. కావాలని తనపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మీడియా ద్వారా తన ఆవేదన వ్యక్తం చేశారు.

## యాభై రోజుల కూటమి పాలనకు
# జనామోదం

## - వైకాపా వారు అప్పుడే డీల్లీ లో ధర్నా చేశారు
## - ఎమ్మెల్యే కందుల




అగ్ని న్యూస్,మార్కాపురం: ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి యాభై రోజులు అయింది అని, కూటమి పాలన ప్రజారంజకంగా ఉందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని ఆయన కార్యాలయంలో మీడియాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి పాలన ప్రజల మనసు చూరగొన్నదని, అయితే వైసిపి వాళ్ళు అధికారం లేకపోవడంతో ఆ బాధను దిగమింగుకోలేక ఢిల్లీకి వెళ్లి ధర్నా చేశారని ఎద్దేవా చేశారు. త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామన్నారు.

2లో

## దిగ్విజయంగా
# జనసేన క్రియాశీల సభ్యత్వాలు

## - జనసేన వాలంటీర్స్ అభినందనలు తెలిపిన ఇమ్మడి కాశీనాథ్



అగ్ని న్యూస్,మార్కాపురం:
జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు మహాయజ్ఞంను ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గం నందు దిగ్విజయంగా పూర్తి చేసిన క్రియాశీలక వాలంటీర్స్ కు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ అభినందనలు తెలిపారు. 100కి పైగా సభ్యత్వాలు పూర్తి చేసిన జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్ల లో వెలిశెట్టి. వెంకటేశ్వర్లు 901 సభ్యత్వాలు, ఇమ్మడి పిచ్చయ్య 307, మద్దుల శ్రీనివాస్ 202,ఎన్.వి.సురేష్ 200, పూజా.లక్ష్మి 130, నాగార్జున యాదవ్ 118, శిరిగిరి శ్రీనివాసరావు 114,జహీర్ 112, విజయరావు నరసింహారావు 109, తోట.శ్రీనివాసులు 104, ఇమ్మడి శివకృష్ణ 103, పేరూరి.రమేష్ 102,షేక్ ఖాసీంవలి 100 సభ్యత్వాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా వారందరికీ ఇమ్మడి కాశీనాథ్ అభినందనలు తెలిపారు.

# గిద్దలూరు ఎంపీపీకి పితృవియోగం

## - మాజీ ఎమ్మెల్యే 'అన్నా' పరామర్శ



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు ఎంపిపి కడప లక్ష్మి తండ్రి చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి సోమవారం రాత్రి మృతిచెందారు. సమాచారం అందుకున్న గిద్దలూరు మాజీ ఎమ్యెల్యే, మార్కాపురం వైసీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు

2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

07 బుధవారం , ఆగష్టు 2024

## వెనుకబడిన జిల్లా ప్రకటన పట్ల కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన బీజేపీ నాయకులు.

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు శివారెడ్డి జిల్లా ఇన్చార్జి రవిశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ప్రకాశం జిల్లాను వెనుక బడిన జిల్లాల్లో చేర్చి ప్రత్యేక నిధులు కేటాయించినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని ముందు ముందు కేంద్రం యొక్క కరువు జిల్లాల సంబంధించి అనేక రాయితీలు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాల శ్రీనివాసరెడ్డి, దేవిశెట్టి చంద్రశేఖర్, అమర సింహం, శివప్రసాద్ రెడ్డి, శ్రీనివాస యాదవ్, లక్ష్మీ రెడ్డి, శ్రీనివాస చౌదరి, రమణారెడ్డి, కరీం భాష, రామకృష్ణ, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## యాబై రోజుల కూటమి పాలనకు జనామోదం

మొదటి పేజి తరువాయి

మార్కాపురం జిల్లా ఏర్పాటు టిడిపి హయాం లోనే పూర్తి అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. మార్కాపురం నియోజకవర్గంలో భూ ఆక్రమణలపై విచారణ జరిపించి అక్రమార్కుల అంతు తేలుస్తామన్నారు. ఆగస్టు 15 నుండి భూ సమస్యలపై ప్రత్యేక కౌంటర్ తెరిచి,ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామని హామీ ఇచ్చారు.విలేకరుల సమావేశంలో మార్కాపురం మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మౌలాలి, మండల నాయకులు సెనిగె నాసర్ రెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు ఎంపీపీకి పితృవియోగం

మొదటి పేజి తరువాయి

పొదలకొండ పల్లె గ్రామం చేరుకుని వెంకటేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపిపి లక్ష్మీ వంశీధర్ రెడ్డికి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కంభం తహసిల్దారుగా వి. కిరణ్



అగ్ని న్యూస్, కంభం: కంభం మండల తహసిల్దారిగా వి. కిరణ్ సోమవారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టారుఈ సందర్భంగా డిప్యూటీతహసిల్దార్, ఆర్ ఐ లు, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు అభినందనలు తెలియజేశారు.

## చిల్ల చెట్లను తలపిస్తున్న తర్లుపాడు చెరువు కట్ట



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల తర్లుపాడు చెరువు కట్ట చిల్ల చెట్లను తలపిస్తుంది. నిత్యం గంగుపల్లి గ్రామ ప్రజలు తర్లుపాడు కు దగ్గర అవటంతో బాటసారులతో పాటు వాహన దారులు కూడా ఈ చెరువు కట్టపై రాకపోకలు సాగిస్తుంటారు. అంతేకాకుండా పొలం వెళ్లే రైతులు, రైతు కూలీలు నిత్యం ఈ చెరువు కట్ట పైన నడుస్తూ వెళ్తుంటారు తర్లుపాడు చెరువు కట్టపై ఇంపుగా చిల్ల చెట్లు పెరగడంతో మహిళ కూలీలు కట్టపై వెళ్లాలంటే బిక్కు బిక్కు మంటున్నారు.అంతే కాకుండా రెండు సంవత్సరాల నుండి కట్ట పై కోతకు గురి అయిన కూడా పట్టించుకోలేదు. గతం లో చెరువు కు పుష్కలంగా నీరు రావటంతో తర్లుపాడు ముదిరాజ్ కాలనీ మత్స్యకారులు చేపలు వదులుకున్నారు. కోతకు గురి అవుతుందని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన్నప్పటికి ప్రయోజనం లేక మత్సకారులు స్వయంగా వాళ్లే నామమాత్రంగా చెరువు కట్ట కోతలను మట్టితో పోసి తాత్కాలికంగా తప్పక పొట్టకుటీ కోసం చేపలను వదులుకున్న మత్సకారులు తమ చేపలను కాపాడుకోవడం కోసం నీరు పోకుండా తమ డబ్బు వెచ్చించి కోతలను బూడ్చారు. ఇప్పటికైనా వర్షాకాలం లో చెరువు కట్ట కు మరమ్మత్తులు చేపట్టాలని మత్సకారులు, రైతులు గ్రామ ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## మృతులకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే




అగ్ని న్యూస్,గిద్దలూరు: ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం ఉదయం పలువురికి నివాళులు అర్పించారు. కంభం మండలం కందులాపురం గ్రామంలో స్వర్గస్తులైన పెద్దిరెడ్డి అల్లూరిరెడ్డి భౌతికకాయానికి, బెస్తవారిట మండలం గొట్టంమిల్లు గ్రామంలో స్వర్గస్తులైన గొట్టం కాశయ్య, గొట్టం నాగరాజు భౌతికకాయాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారితో పాటు స్థానిక నాయకులు నివాళులు అర్పించారు.


ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన అవసరం

అగ్ని న్యూస్, బేస్తవారిపేట: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి మౌఖిక ఆదేశాల మేరకు ప్రస్తుత వాతావరణ మార్పు వలన వచ్చు సీజనల్ వ్యాధుల గురించి బేస్తవారిపేట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యమునకు బి హెచ్ యం యస్, బి ఏ యం ఎస్, ఆర్ యం పి, పి యం పి లకు తగు సూచనలు తెలియ జేయుటకు బేస్తవారిపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రము వైద్యాదికారి డాక్టర్ పి పృథ్వి రాజ్ , డాక్టర్ కావ్య ల ఆధ్వర్యంలో ప్రైవేటు వైద్యులకు బేస్తవారిపేట ప్రాదమిక అరోగ్య కేంద్రంలో మంగళవారం అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మీ వద్దకు వచ్చినటువంటి జ్వర పీడితులను గుర్తించి వారి పూర్తి వివరములను అనగా పేరు, ఫోన్ నెంబర్, చిరునామాలను (అడ్రస్) ఒక పుస్తకములో తేదీల వారీగా నమోదు చేయాలనీ సూచించారు.డెంగ్యూ కేసుల గురించి మన వద్ద ఎలీషా టెస్టులు లేనందున ఎన్ ఎస్-1 ప్రామాణికంగా తీసుకొని వచ్చిన కేసులను భయబ్రాంతులకు గురిచేయకుండా వారి సమాచారమును తెలియజే యాలని సూచించారు.మీ అందరి వద్ద మా యొక్క ఫీల్డ్ స్టాఫ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, మేల్, ఫిమేల్ ఏఎన్ఎం, యం ఎల్ పి హెచ్ ల వారి ఫోన్ నంబర్స్ ను మీ వద్ద ఉంచుకొని వారికి తెలియ జేయాలన్నారు. ముఖ్యముగా మీరు ట్రీట్మెంట్ చేయునప్పుడు అధిక మోతాదులో యాంటీబయోటిక్స్ కార్టిజన్స్ వాడకూడదని, అలా వాడిన పిదప రోగికి ఏదయినా జరగకూడనిది జరిగితే ప్రాథమిక విచారణలో మీ పేరు, వివరములను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి లిఖితపూర్వకంగా తెలియజేయ బడుతుందని కనుక అలా జరుగకుండా చూసుకోవాలని సూచించారు.ఒకే ప్రాంతములో తరచుగా జ్వర పీడితులు నమోదు అవుతున్నట్లైతే పైన తెలిపిన మా యొక్క ఫీల్డ్ స్టాఫ్ అనగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్,మేల్,ఫిమేల్ ఏఎన్ఎం, యం ఎల్ పి హెచ్ ల వారికి తెలియజేయాలని సూచించారు.

# షార్ట్ సర్క్యూట్ తో గృహోపకరణాలు దగ్ధం



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు గ్రామంలో యలగందుల చెన్నమ్మ ఇంటిలో సోమవారం అర్ధరాత్రి వర్షం పడుతుండగా కరెంట్ బోర్డు తగలబడి ఫ్యాను టీవీ బట్టలు కూలీ పనికి వెళ్లి సంపాదించుకున్న పదివేల రూపాయలు నగదు కాలి బూడిద అయినట్లు చెన్నమ్మ తెలిపారు. తనకు భర్త, కొడుకు ఎవరూ లేరని ప్రభుత్వం వారే ఆదుకోవాలని చెన్నమ్మ విన్నవించుకున్నారు.

# రైతులందరూ ఇ. పంట నమోదు చేసుకోవాలి

## మండల టీడీపీ అధ్యక్షులు జవ్వాజి




అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు గ్రామంలో మంగళవారం ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన పంటలకు పంట నమోదు చేయటం జరుగుతుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రామానుజుల రెడ్డి తెలిపారు.రైతులు కరువు కాటకాల వలన నష్టపోతే ఇన్సూరెన్స్ సబ్సిడీ ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు సబ్సిడీ ప్రయోజనాలు అందాలంటే ఈ పంట నమోదు ప్రతి ఒక్క రైతు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం టీడీపి మండల అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి పాల్గొన్నారు. వి ఆర్ ఓ బడేసాహబ్ గ్రామ ఉద్యాన సహాయకులు, సాయి, వి ఆర్ ఎ కాసిం, రైతులు నల్లారెడ్డి కృష్ణారెడ్డి , గుమ్మా రాముడు, దూదేకుల పిరయ్య లు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



అగ్ని న్యూస్,మార్కాపురం: ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనిజిల్లా ఏఐటియుసి కార్యదర్శి షేక్ ఖాసిం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అందే నాసరయ్యలు డిమాండ్ చేశారు.పట్టణంలో మంగళవారం ఆశ కార్యకర్తల సమావేశం మద్దెల పద్మ అధ్యక్షతన ఏఐటీయూసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు నెలకు 26000 వేతనము ఇవ్వాలని, ఏఎన్ఎం ల దౌర్జన్యాలు తగ్గించాలని, జనాభా సర్వేలు ఆ కుటుంబంలో చదువుకున్న వారి సర్వేలు ఆ పనులు కూడా ఆశాలతో చేయిస్తున్నారనీ ఆశా కార్యకర్తలు చేయవలసిన పని వివరాలు అన్నీ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సునీత,రోజ్లిన్ లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth

07 బుధవారం , ఆగష్టు 2024

## హర్ గర్ తీరంగ కార్య క్రమం విజయవంతం చేయాలి



### - బి జె పి జిల్లా అధ్యక్షులు పి వి శివా రెడ్డి

అగ్ని న్యూస్, కంభం: హర్ గర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బి జె పి జిల్లా అధ్యక్షులు పి వి శివా రెడ్డి కోరారు. జిల్లా పర్యటన లో బాగంగా మంగళవారం కంభం మండలం బీజేపీ కార్యాలయంలో పార్టీ నాయకులు ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి రవిశంకర్,జిల్లా జనరల్ సెక్రటరీ నరాల శ్రీనివాస రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారం లో రావడం శుభపరిణామం అని,జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు ఈ నెల 13 తేదీ నుండి 15 తేదీవరకు ప్రతి ఇంటి మీద జాతీయ పతాకం ఏర్పాటుకు పార్టీ శ్రేణులు పాల్గొనాలని రాబోయే రోజుల లో పార్టీ మరింత అభివృద్ధి చెందడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.అసెంబ్లీ కన్వీనర్ బ్రహ్మేంద్ర ప్రసాద్ ,జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు,అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు,జిల్లా సి మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,గిద్దలూరు రూరల్ మండలం అధ్యక్షులు కె తిరు పాల్ రెడ్డి,జిల్లా ఓ బి సి కార్యవర్గ సభ్యులు వీర చక్రము,బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## అందరికీ రేషన్ అందాలి



### - ఎన్ఫోర్స్మెంట్ డిటి అనిల్ కుమార్

అగ్ని న్యూస్,గిద్దలూరు: రేషన్ సరుకులు అందరికీ అందాలని ఎన్ఫోర్స్మెంట్మెంట్ డిటి అనిల్ కుమార్ రేషన్ డీలర్లకు, యం డి యుల కు సూచించారు. గిద్దలూరు లోని పలు రేషన్ దుకాణాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వినియోగదారులకు అందుబాటులో దుకాణాలను నిత్యం తెరిచి ఉంచాలని తూకంలో తేడాలు లేకుండా సరుకులు ఇవ్వాలని సూచించారు.బియ్యం పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించే చేది లేదని తెలిపారు. ఎంఎల్ఎస్ పాయింట్ నందు డీలర్ వెళ్లి తూకం వేసుకొని సరుకులు తెచ్చుకోవాలని కోరారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ రెండవ సెమిస్టర్ లో శ్రీ సాధన అద్భుత ఫలితాలు





అగ్ని న్యూస్, మార్కాపురం: ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం విడుదల చేసిన డిగ్రీ రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాల విద్యార్థులు 91 శాతం సగటు ఉత్తీర్ణతతో అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. బీఎస్సీ బాటనీ విభాగంలో కన్నెచారి అంజలి 850 మార్కులకు 749 సాధించి 88% మార్కులతో అగ్రస్థానం లో నిలిచిందని, బీకాం కంప్యూటర్స్ విభాగంలో ఈపూరి ధనలక్ష్మి 800 లకు 713 మార్కులు, బిఎస్సి జువాలజీ విభాగంలో షేక్ మహబూబ్ అసాని 850 లకు 711, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ విభాగంలో షేక్ సాజిదా 800 లకు 697 మార్కులు,బి ఎస్సీ కెమిస్ట్రీ విభాగంలో పసుపులేటి శిరీష జువాలజీ మైనర్ 850లకు 680, ఐనోలు వెంకటరమణ గణితశాస్త్రం మైనర్ 800లకు 655 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ మధుసూదన్ అన్నారు. సబ్జెక్టుల వారీగా 196 పేపర్లలో 90 కి పైగా మార్కులు సాధించడం పట్ల కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి శ్రీధర్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో వివిధ ప్రభుత్వ లేక ఐటి రంగంలో ఉపాధిని కైవసం చేసుకోవడంలో అనునిత్యం కళాశాల నుండి తర్ఫీదు పొందుతూనే అకాడమిక్స్ ను సైతం వదిలిపెట్టకుండా ఉన్నత స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తో పాటు సెక్రటరీ, కరస్పాండెంట్ డి రాజగోపాల్ రెడ్డి, డైరెక్టర్లు వి ఆర్ కే ప్రసాద్, ఎం వి కృష్ణారెడ్డి, డా. వెన్న కృష్ణారెడ్డి జి.ఎల్ రమేష్ బాబు లతోపాటు వైస్ ప్రిన్సిపల్ పి శ్రీధర్ కుమార్, ప్లేస్మెంట్ సెల్ సాక్ అకడమిక్ కోఆర్డినేటర్లు కే పవన్ కుమార్,డాక్టర్ ఎం శేషు కుమార్, డాక్టర్ పి రామకృష్ణ ప్రసాద్ సిబ్బంది అభినందించారు.

## అద్దంకి ని ప్రకాశం జిల్లాలో కలపాలి

అగ్ని న్యూస్, గిద్దలూరు: 7 వ తేదీ బుధవారం నాడు ఒంగోలు లోని ఎంసీఏ భవనం నందు మార్కాపురం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని కందుకూరు అద్దంకి నియోజకవర్గం లను ప్రకాశం జిల్లాలో కొనసాగే ఏర్పాటు చేయాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓ వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మార్కాపురం ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే మార్కాపురం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒంగోలు సాయంత్రం మూడు గంటలకు ఎంసీఏ భవనం నందు రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి విద్యార్థి మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మానవత్వం చాటుకున్న పోలీసులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు లో పోలీసులు మానవత్వం చాటుకున్నారు.ఓ వృద్ధుడు చెత్త కుప్పలో పడి ఉన్న విషయాన్ని గుర్తించి గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్యకు సమాచారం అందించారు.దీంతో సిఐ సోమయ్య ఆదేశాల మేరకు వృదుడు ఉన్న ప్రాంతానికి చేరుకున్న పోలీసులు వృద్ధుడు ఉన్న పరిస్థితిని చూసి చలించి పోయారు.వృద్ధుడు మూగవాడు కావడంతో అతను ఎక్కడ నుంచి వచ్చాడో ఎందుకు ఇక్కడ ఉన్నాడో చెప్పలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని గుర్తించారు. వృద్ధుడిని స్థానికంగా ఉన్నా సంజీవిని వృద్ధాశ్రమానికి తరలించి ఆశ్రయం కల్పించారు.వృద్ధుడి బంధువులు కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకునేందుకు సీఐ సోమయ్య ప్రయత్నించిన ఫలితం కనిపించలేదు. వృద్ధుడు తన కుటుంబ సభ్యులు పట్టించుకోరని ఇక్కడే అనాధాశ్రమంలో ఉంటానని సైగలు చేస్తూ పోలీసులకు తెలిపాడు. దిక్కు తోచని స్థితిలో పడి ఉన్న వృద్ధుడిని సీఐ సోమయ్య పోలీసు సిబ్బంది అనాధాశ్రమంలో ఆశ్రయం కల్పించడంపై స్థానిక ప్రజలు పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తా





## పెద్దారవీడు తహశీల్దార్ పులి శైలేంద్ర కుమార్

అగ్నిన్యూస్, పెద్దారవీడు: మండల నూతన తహశీల్దార్ గా పులి శైలేంద్ర కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు నెల్లూరు జిల్లా కొడవలూరు తహసిల్దార్ గా పనిచేసిన ఆయన బదిలీపై పెద్దారవీడు వచ్చారు.గతంలో తర్లపాడు ఎమ్మార్వోగా పనిచేసిన ఆయన దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న రెవెన్యూ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించారు.గతంలో పెద్దారవీడులో విధులు నిర్వహిస్తున్న కె.దాసు మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా సిబ్బంది వ్యవహరిస్తే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు.రెవెన్యూ సిబ్బంది సైతం విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో శైలేంద్ర కుమార్ కు డిప్యూటీ తహసిల్దార్ రాజేష్, సర్వేయర్ శ్రీనివాసులు, మండల వీఆర్వో సంఘం అధ్యక్ష, గౌరవ అధ్యక్షులు కోటేశ్వరరావు, వెంగల్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## టీ5 కాలువను చిన్న కండ్లేరు వరకు పొడిగించాలి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: టీ5 కాలువను చిన్న కండ్లేరు వరకు పొడిగించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే పశ్చిమ ప్రాంత ప్రజలకు త్రాగు,సాగునీరు అందుతుందని అన్నారు .వెలుగొండ ప్రాజెక్టు గత పాలకుల నిర్లక్ష్యం వలన నత్తనడకన నడుస్తుంది నూతనంగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి, మార్కాపురం జిల్లా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాల నుంచి అపరిశుభ్రతంగా ఉన్న గంజివారిపల్లి కోటగట్ల రిజర్వాయర్ ను పార్కు లేశ్వర్ ట్యాంకుగా అభివృద్ధి పరచాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మౌలిక సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 2 జడ్పిటిసిలు, 10 ఎంపిటిసిలు, 30 వార్డులకు పోటీ చేయాలని సమావేశంలో తీర్మానించడం జరిగింది. పార్టీని బలోపేతం చేయడానికి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజా సమస్యలు తీసుకొని పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వి.కృష్ణ గౌడ్, నక్కా తిరుపతయ్య, వై వెంకట శివయ్య, త్రిపురాంతకం మండల కార్యదర్శి రామయ్య, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సాంబయ్య, ప్రసాదు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బడి బస్సు కై వినతి




అగ్ని న్యూస్, గిద్దలూరు: కంభం మండలం లోని తురిమెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం "ప్రత్యేక బడి బస్సు " సౌకర్యం కల్పించాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. సోని, స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి గిద్దలూరు లోని వారి నివాసంలో వినతి పత్రం అందించారు. తురిమెళ్ల గ్రామ సర్పంచ్ మాదా సుభద్ర, మాజీ సర్పంచ్ ఎన్. వీరమ్మ , జనసేన నాయకులు బెల్లంకొండ సాయి బాబా సమస్య తీవ్రతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సత్వర పరిష్కారం కోరారు. శాసన సభ్యులు వెంటనే స్పందించి డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శివ కోటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# శివాలయంలో తహసిల్దార్ ఎంవి కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు



అగ్ని న్యూస్, పొదిలి: ఇటీవల పొదిలి తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.వి కృష్ణారెడ్డి మంగళవారం స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కు ఆలయ అధికారులు పూలమాలవేసి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఆర్ ఐ కిలారి సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సెంటర్లో వాహనాలు తనిఖీ చేసిన అర్బన్ సీఐ సోమయ్య



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని వైయస్సార్ సెంటర్లో చేసిన అర్బన్ సీఐ సోమయ్య మంగళవారం వాహనాలు తనిఖీ చేశారు. పట్టణంలోని బైక్ దొంగతనాలలో ఆరు వాహనాలు దొరకగా ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు. మోటార్ బైకులు దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో అర్బన్ సీఐ సోమయ్య మోటర్ వాహనాలపై దృష్టి పెట్టి మంగళవారం మోటార్ సైకిల్ వాహనాలు పరిశీలించి సరైన పత్రాలు లేని వాటిపై చలానాలు వేసి పట్టణ ప్రజలు హెల్మెట్ తప్పక ధరించాలని మోటర్ వాహనదారులకు సూచించారు.

